క్లుప్తంగా

డీహెచ్ఎస్ఓకు రైతు నేస్తం పురస్కారం



మహబూబాబాద్ రూరల్: రైతునేస్తం–2025 పురస్కారానికి జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో ఈనెల 26వ తేదీన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా మరియన్న పురస్కారం అందుకోనున్నారు.

భూమిరత్న పురస్కారానికి ఎంపిక



కురవి: కురవి మండలం అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన భూమి(మేక)సునీల్ 'భూమిరత్న' పురస్కారానికి ఎంపికయ్యాడు. ధరణి చట్టం రూపకర్తగా, రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడిగా, భూమి సునీల్‌గా రాష్ట్ర వ్యాప్తంగా మేక సునీల్‌రెడ్డి సుపరిచితుడు.

క్రీడా పోటీలు ప్రారంభం



తొర్రూరు రూరల్: మండలంలోని చెర్లపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో హనుమాండ్ల ఝాన్సీ, రాజేందర్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో ఎస్‌జీఎఫ్ఐ క్రీడా పోటీలను శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య మాట్లాడారు. కార్యక్రమంలో పెద్దవంగర, దంతాలపల్లి ఎంఈఓలు బుదారపు శ్రీనివాస్, శ్రీదేవి, ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు హనుమాండ్ల దేవేందర్‌రెడ్డి, పీఈటీల పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

తొర్రూరు: నాణ్యత లేకుండా మధ్యాహ్న భోజనం పెడుతున్నారని విద్యార్థులు ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులు నిరసన తెలిపారు. ఈ విషయమై హెచ్ఎం జె. లక్ష్మీనారాయణ వివరణ కోరగా.. మధ్యాహ్న భోజనం నాణ్యతగానే వండుతున్నామని, విద్యార్థుల ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. యూనిఫాం లేదని బయట నిలబెట్టినందుకు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణకు కృషి



కురవి: గాలికుంటు వ్యాధి నివారణకు కృషి చేస్తున్నామని జిల్లా పశు వైద్యాధికారి బి.కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం సీరోలు ప్రాథమిక పశు వైద్య ఉప కేంద్రం పరిధిలోని మండలం రూప్లా నాయక్‌తండాలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి తేజావత్ రాజేందర్ యాదవ్, వీఎల్‌ఓ, పశు మిత్రలు పాల్గొన్నారు.

'బీసీ రిజర్వేషన్లపై బీజేపీకి చిత్తశుద్ధి లేదు'

తొర్రూరు: బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీకి చిత్తశుద్ధి లేదని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఓమ భిక్షపతి అన్నారు. డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో శుక్రవారం వామపక్ష పార్టీల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు, బందు మహేందర్ పాల్గొన్నారు.

పిచ్చి మొక్కల తొలగింపు

పెద్దవంగర: మండలంలోని వడ్డెకొత్తపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల్లో నెలకొన్న నీటి సమస్యలపై 'సాక్షి' దిన పత్రికలో గురువారం 'విద్యార్థులకు నీటి కష్టాలు' అనే శీర్షికతో వార్త ప్రచురితమైంది. మిషన్ భగీరథ, విద్యాశాఖ, గ్రామపంచాయతీ అధికారులు పాఠశాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. సంపు పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను జీపీ సిబ్బందితో తొలగించారు. అదే విధంగా నీటి వసతి కల్పిస్తూ చర్యలు చేపట్టారు.

సాక్షి ఎఫెక్ట్..

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

కురవి: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ అన్నారు. శుక్రవారం సీరోలు మండలం తాళ్లసంకీస గ్రామంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కురవి, సీరోలు మండల పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రంగౌడ్, కొండపల్లి కరుణాకర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ కాలం రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేటి బంద్‌ను జయప్రదం చేయాలి

నెహ్రూసెంటర్: కేంద్రంపై ఒత్తిడితెచ్చి 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునేలా నేటి బంద్‌ను జయప్రదం చేయాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. నాయకులు బి.విజయసారధి, సాదుల శ్రీనివాస్, గౌని ఐలయ్య, చిన్న చంద్రన్న, అజయ్‌సారధిరెడ్డి, ఆకుల రాజు, గునిగంటి రాజన్న పాల్గొన్నారు. వామపక్ష పార్టీలు, బీసీ సంఘాల ఆధ్వర్యంలో నేడు జరగనున్న బంద్‌ను జయప్రదం చేయాలని వామపక్ష పార్టీల నాయకులు జిల్లా కేంద్రంలో శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు.

డోర్నకల్: బంద్‌కు బీసీ వర్గాలతోపాటు ప్రజలంతా మద్దతివ్వాలని విశ్వకర్మ ఇంటిగ్రేటెడ్ పీపుల్స్ సంస్థ ప్రతినిధి కుందోజు లవన్ కోరారు. కార్యక్రమంలో నంజాల దామోదరాచారి, కడివెండి మహేష్, దురిశెటి రాము, పరిపూర్ణాచారి, రవి పాల్గొన్నారు.

గార్ల: గార్లలో నేడు బీసీ బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ బీసీ సంఘాల నాయకులు శుక్రవారం గార్ల పురవీధుల్లో మోటాక్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, కందునూరి శ్రీనివాసరావు, లక్ష్మణ్‌నాయక్, సూత్రపు రాజుయాదవ్, జంపాల విశ్వ, తదితరులు పాల్గొన్నారు.



నెహ్రూసెంటర్: సమావేశంలో మాట్లాడుతున్న వామపక్ష నాయకులు

బయ్యారం: నేడు జరిగే బంద్‌ను జయప్రదం చేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు కొత్త వినయ్‌బాబు శుక్రవారం పిలుపునిచ్చారు.

నెల్లికుదురు: నేడు నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర బంద్‌ను పార్టీలకు అతీతంగా బీసీలు పాల్గొని జయప్రదం చేయాలని పద్మశాలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కూరపాటి వెంకటేశ్వర్లు ప్రజలకు, నాయకులకు పిలుపునిచ్చారు.

మరిపెడ రూరల్: నేడు చేపట్టే రాష్ట్ర వ్యాప్త బీసీ బంద్‌కు బీసీలందరు సంపూర్ణ మద్దతు ప్రకటించి బంద్‌ను విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు దిగజర్ల ముఖేష్ పిలుపునిచ్చారు.

కేసముద్రం: 42 శాతం బీసీ రిజర్వేషన్‌లు అమలుచేయాలంటూ శనివారం చేపట్టనున్న బంద్‌ను బీసీలు జయప్రదం చేయాలని వామపక్ష నాయకులు మార్తనేని పాపారావు, చొప్పరి శేఖర్, ఆవుల కట్టయ్య, శివారపు శ్రీధర్, గొడిశాల వెంకన్న తెలిపారు.



గార్ల: బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

గూడూరు: నేడు బీసీ రిజర్వేషన్ సాధన కోసం రాజకీయాలకు అతీతంగా ఉద్యమించాలని బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకుడు పెదకాసు కుమారస్వామి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఎం. సత్యనారాయణ అధ్యక్షతన బీసీ రిజర్వేషన్ సాధనకై శనివారం బీసీ బంద్ కార్యక్రమ విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై మండల కుల సంఘాలు సమావేశమయ్యారు.

ఉద్యోగ నియామకాల్లో అన్యాయం

మహబూబాబాద్ రూరల్: ఉద్యాన కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో ప్రభుత్వ జీఓ ప్రకారం టైం స్కేల్ కార్మికుల కుటుంబాలకు అవకాశం కల్పించకుండా ఇష్టారీతిన నియామకాలు జరిగాయని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి.అజయ్ సారధిరెడ్డి ఆరోపించారు. ఉద్యోగ నియామకాల్లో టైం స్కేల్, కార్మికుల కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో టైమ్ స్కేల్ ఉద్యోగులు, కార్మికులు ఉద్యాన కళాశాల ఎదుట శుక్రవారం ఆందోళన నిర్వహించారు. అనంతరం ఏడీ వెంకటలక్ష్మి, ఏఓ రజినీకాంత్, హెచ్‌ఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త కత్తుల నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఆందోళనలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్, వెలుగు శ్రావణ్, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, బానోతు లింగ్యానాయక్ పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న కార్మికులు

సీజేపై దాడికి యత్నం సరికాదు



మహబూబాబాద్ అర్బన్: ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

మహబూబాబాద్ అర్బన్: సీజే గవాయ్‌పై జరిగిన దాడి ప్రజాస్వామ్య విరుద్ధమని టీపీటీఎఫ్, డీటీఎఫ్ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘుల అధ్యక్ష కార్యదర్శులు రమేష్, భాస్కర్, ప్రభాకర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో పలు ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో వీరన్న, సోమ్లానాయక్, మాధవ్, ప్రకాశం, రాజ్, బ్రహ్మానందంరెడ్డి, శరత్‌బాబు, పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడ: సీజే గవాయ్‌పై దాడికి యత్నించిన లాయర్‌పై చర్యలు తీసుకోవాలని ఎంఆర్పీఎస్ జిల్లా నాయకుడు యాకయ్య శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

డోర్నకల్: సీజేపై దాడిని వ్యతిరేకిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ ఇమ్మానియల్‌కు వినతిపత్రం అందించారు.

చట్టాలపై ప్రజలకు అవగాహన ఉండాలి

● సివిల్ జడ్జి ధీరాజ్

దంతాలపల్లి: ప్రజలకు చట్టాల గురించి పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని తొర్రూరు సివిల్‌కోర్టు జడ్జి దామెర ధీరాజ్ అన్నారు. ప్రపంచ పేదరిక నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని గున్నెపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో శుక్రవారం ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజల సంక్షేమం కోసం రాజ్యాంగం మనకిచ్చిన ప్రతి హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. చట్టాల గురించి తెలుసుకున్నప్పుడే పూర్తిస్థాయిలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యం పొందుతారన్నారు. చట్టాల గురించి తెలుసుకోవడంలో ప్రజలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రజలకు తెలిపారు. ప్రతీ ఒక్కరు రాజ్యాంగం తమకు ఇచ్చిన హక్కులను, ఉచిత న్యాయం ఎలా పొందాలో తెలుసుకున్నప్పుడే పూర్తిగా న్యాయం పొందగలుగుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సై రాజు, న్యాయ విజ్ఞాన సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి ధీరాజ్

క్రీడలతో శారీరక మానసికోల్లాసం



పోటీలను ప్రారంభిస్తున్న తహసీల్దార్ శారద

గార్ల: క్రీడలపై యువతీ, యువకుల్లో శారీరక మానసికోల్లాసంతోపాటు, దేహధారుఢ్యం పెంపొందుతుందని తహసీల్దార్ ఆర్.శారద సూచించారు. శుక్రవారం గార్ల జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడా మైదానంలో నిర్వహించే 3మండలాల జోనల్‌స్థాయి క్రీడాపోటీలను ఆమె లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. గార్ల, మహబూబాబాద్, బయ్యారం మండలాల స్థాయి బాలురు, బాలికల్లో అండర్–14, అండర్–17 క్రీడా పోటీలు నిర్వహించి, వీరిలో క్రీడల్లో రాణించిన క్రీడాకారులను ఎంపిక చేసి జిల్లాస్థాయి క్రీడాపోటీలకు పంపనున్నట్లు జోనల్ క్రీడల సెక్రెటరీ గూగులోత్ శ్రీను వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మంగమ్మ, ఎస్సై ఎస్‌కె రియాజ్‌పాషా, ఎంఈఓ ఎం.వీరభద్రం, హెచ్‌ఎంలు శీలంశెట్టి వెంకటేశ్వర్లు, శివ, లక్ష్మణ్‌నాయక్, పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్మికులకు ఉరితాడుగా మారిన జీఓ 51

నెహ్రూసెంటర్: కార్మికులకు ఉరితాడుగా మారిన జీఓ నంబర్ 51ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సంఘ భవన్‌లో యూనియన్ జిల్లా మహాసభ శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 24, 25 తేదీలలో గార్లలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ మహాసభలో కుంట ఉపేందర్, కుమ్మరికుంట్ల నాగన్న, ఆదిశేషులు, వెంకటయ్య, బాబు, సురేష్, రమేష్, ప్రసాద్, విజయ, అనిత, ఉమ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చాగంటి వెంకటయ్య

మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి



గంగారం: వినతిపత్రం ఇస్తున్న సంఘం నాయకులు

గంగారం: రైతులు పండించిన పంటలైన మక్కలు, పత్తి పంటలను ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా కొనుగోలు చేయించి, రైతులకు మద్దతు ధరను ఇప్పించాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం మహబూబాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఈకే భిక్షం అన్నారు. రైతు సంఘం నాయకులతో కలిసి గంగారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో నాయకులు కురుషం రంగయ్య, పూనెం రవి, వీరస్వామి, భిక్షం, లక్ష్మీనారాయణ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు: మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని ఏఐకేఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జక్కుల యాకయ్య కోరారు. ఈమేరకు ఏఐకేఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం డీటీ నర్సయ్యకు వినతిపత్రం అందజేశారు.

పత్తి, మొక్కజొన్న పంటలకు గిట్టుబాటు ధర ఏది?

నెల్లికుదురు: రైతులు పండించిన పత్తి, మొక్కజొన్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం డివిజన్ కార్యదర్శి జక్కుల యాకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ చంద నరేష్‌కు శుక్రవారం వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర కల్పించాలి

కొత్తగూడ: పత్తి, మక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని మాస్‌లైన్ నాయకులు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కంగాల పాపయ్య, చిత్తారి శ్రీరాములు, కొముర్రెల్లి, తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

నాలుగు గుమ్టీల్లో చోరీలు

మహబూబాబాద్ రూరల్: పట్టణంలోని బంధం చెరువు ప్రాంతంలో గల చిరువ్యాపారులకు చెందిన నాలుగు గుమ్టీల్లో దొంగలు గురువారం అర్ధరాత్రి చోరీలకు పాల్పడ్డారు. అల్వాల రమ టిఫిన్ సెంటర్, సీఆర్ఐ ఎలక్ట్రికల్స్, రషీద్ టైర్ పంచర్ల షాప్, మరో ద్విచక్రవాహన మెకానిక్ షాపుల్లో దొంగలు పడి సామగ్రిని ఎత్తుకెళ్లారు. నాలుగు గుమ్టీల్లో మొత్తంగా రూ.50 వేలకుపైగా ఆర్థిక నష్టం సంభవించిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు సంఘటన స్థలాలను పరిశీలించారు.

యువకుడి ఆత్మహత్య

కురవి: మండల కేంద్రానికి చెందిన యువకుడు అనబత్తుల సునీల్(21) గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. కురవికి చెందిన అనబత్తుల శ్రీను–సరోజల కుమారుడు సునీల్ గత నెల 16న వ్యక్తిగత కారణాలతో గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే మానుకోట జనరల్ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ శుక్రవారం మృతి చెందాడు.

బావిలో పడి వృద్ధుడి మృతి

మహబూబాబాద్ రూరల్: మండలంలోని ఉత్తర తండాకు చెందిన ఆంగోతు ఇస్రా(54)కు కేన్సర్ సోకగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈక్రమంలో ఆయనకు మతిస్థిమితం తప్పి ఈనెల 15వ తేదీన ఇంటి నుంచి ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లిపోయాడు. గురువారం తండా శివారులో గల వ్యవసాయ బావి వద్దకు వెళ్లి చూసేసరికి అందులో మృతి చెంది ఉండి కనిపించాడు. మృతుడి పెద్ద కుమారుడు సూక్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం వారికి అప్పగించినట్లు రెండో ఎస్సై రవికిరణ్ శుక్రవారం తెలిపారు.

చికిత్స పొందుతున్న మహిళ మృతి

నర్సింహులపేట: మండలంలోని కొమ్ములవంచ శివారులో గురువారం రాత్రి జరిగిన బైక్, ఆటో ఢీకొన్న ప్రమాదంలో తీవ్ర గాయాలైన నర్సింహులపేటకు చెందిన ఎర్రం తారమ్మ(55) చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఎస్సై మాలోతు సురేష్ తెలిపారు. మృతురాలి కుమారుడు కరుణాకర్ ఫిర్యాదు మేరకు ఆటోడ్రైవర్ హరికిషన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

లారీ ఢీకొని గొర్రెలు మృతి

తొర్రూరు రూరల్: రోడ్డు దాటుతున్న గొర్రెల మందపై ప్రమాదవశాత్తు ఓ లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే 12 గొర్రెలు మృతి చెందిన సంఘటన మండలంలోని మాటేడు గ్రామ శివారులో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మాటేడు గ్రామానికి చెందిన బొల్లం వీరయ్యకు చెందిన గొర్రెల మంద వరంగల్–ఖమ్మం జాతీయ రహదారి దాటుతుండగా అతివేగంగా వచ్చి లారీ గొర్రెల మందపై నుంచే దూసుకెళ్లడంతో 12 గొర్రెలు నుజ్జునుజ్జు కావడంతో మరికొన్నింటికి గాయాలయ్యాయి. పోలీసుల ఘటన స్థలానికి చేరుకొని గ్రానైట్ లారీని అదుపులోకి తీసుకున్నారు. సుమారు రూ.1.50లక్షల విలువ చేసే గొర్రెలు మృతి చెందడంతో బాధితుడు విలపించాడు.

సీపీఆర్‌పై ప్రతీ ఒక్కరికి అవగాహన ఉండాలి

మహబూబాబాద్ అర్బన్: సీపీఆర్‌పై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని 108 జిల్లా మేనేజర్ బత్తిని మహేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ట్రైబల్ గురుకుల పాఠశాలలో 108 ఆధ్వర్యంలో సీపీఆర్‌పై విద్యార్థులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్ కుమార్, సిబ్బంది రమణ, నెహ్రూ, వీరన్న, బంగారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ: సీపీఆర్‌పై మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరరావు శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవికుమార్, డాక్టర్ స్వామి, కమల, మంగమ్మ, కృష్ణ, సుదర్శన్, లక్ష్మీకుమారి, మాధవి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వ్యక్తిగత వికాసంపై అవగాహన

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో వ్యక్తిగత వికాసంపై శుక్రవారం పాలమూరు విశ్వవిద్యాలయ రిటైర్డ్ ప్రొఫెసర్ మందుమల రాధాకృష్ణ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ, ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ శంకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

వరి పంటల పరిశీలన

గూడూరు: కల్తీ వరి విత్తనాలతో పంట నాణ్యత తగ్గిందని రైతులు చేసిన ఫిర్యాదు మేరకు శుక్రవారం ఏఓ అబ్దుల్‌మాలిక్ వరి పంటలను పరిశీలించారు. పరిశీలనలో నకిలీ అని తేలితే వారిపై చర్య తీసుకుంటామని అన్నారు.

ఉపాధ్యాయుకు బాండ్ అందజేత

దంతాలపల్లి: మండలంలోని మహాత్మజ్యోతిరావు పూలే పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఈదర రమేష్ శుక్రవారం ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్‌కు సంబంధించిన బాండ్‌ను ఉపాధ్యాయులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు రాపోలు విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి వంశీ, ఉపాధ్యాయులు వెంకన్న, కోశాధికారి చిరంజీవి పాల్గొన్నారు.

సొసైటీ ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్ రూరల్: జిల్లాలోని చిన్నగూడూరు మండలం మన్నెగూడెం గ్రామంలో కల్లు గీత కార్మిక సంఘం సొసైటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర గీత పనివారల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా ఎక్సైజ్ అధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వెంకన్న, శ్రీను, వీరన్న, లచ్చయ్య పాల్గొన్నారు.

సౌర విద్యుత్ వినియోగాన్ని పెంపొందించేందుకు చర్యలు

తొర్రూరు రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో సైతం సౌర విద్యుత్ వినియోగాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు టీజీ రెడ్కో జిల్లా మేనేజర్ గంధం రాజేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని అరిపిరాల గ్రామంలో సోలర్ విద్యుత్ వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఘనంగా ఉర్సు

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు బేతోలు గ్రామంలో ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో హజ్రత్ మహబూబ్ సుభాని దర్గా 12వ ఉర్సు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో మత పెద్దలు, ఖందిల్ కమిటీ సభ్యులు సభ్యులు యూసుఫ్, మస్తాన్, మొయినోద్దీన్, మహిబూబ్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



మహబూబాబాద్ అర్బన్: సైబర్ నేరాలపై ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని టౌన్ సీఐ గట్ల మహేందర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన మహిళా డిగ్రీ గురుకుల కళాశాలలో శుక్రవారం సైబర్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై అశోక్, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

యూనిఫాం పంపిణీ

పెద్దవంగర: గ్రామ పంచాయతీ సిబ్బంది నిధుల పట్ల నిబద్ధతతో పని చేయాలని గ్రామ ప్రత్యేక అధికారి బుదారపు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జీపీ కార్యాలయం ఎదుట జీపీ కార్యదర్శి రమేష్ కలసి యూనిఫాంలను జీపీ సిబ్బందికి అందజేశారు.

వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి గ్రామానికి చెందిన యానాల రాంరెడ్డి (50) అదృష్టమైన ఘటనలో ఆయన తల్లి భాగ్యమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రూరల్ ఎస్సై వి.దీపిక శుక్రవారం తెలిపారు.

రోడ్డుకు మరమ్మతులు

దంతాలపల్లి: మండలకేంద్రంలోని ఖమ్మం, వరంగల్ జాతీయ రాహదారిపై ప్రమాదకరంగా ఉన్న రోడ్డుపై గుంతలను శుక్రవారం స్థానిక ఎస్సై పిల్లల రాజు జేసీబీతో పూడ్చించారు.

క్వింటాకు రూ.3వేలు చెల్లించాలి

కేసముద్రం: రైతులు పండించిన మక్కలకు క్వింటాకు రూ.3వేలు, పత్తి క్వింటాకు రూ.10వేలు చెల్లించాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు ములుకూరి జగ్గన్న, ఆవుల కట్టయ్య శుక్రవారం మార్కెట్ సెక్రటరీ, తహసీల్దార్‌లకు వినతిపత్రాలను అందజేశారు.

ఉన్నతికి చదువు ఒక్కటే మార్గం

మరిపెడ రూరల్/మరిపెడ: మరిపెడ మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలుర గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఉమారాణి అధ్యక్షతన శుక్రజువారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కే. వేణుగోపాల్‌రెడ్డి సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దయాకర్, మినీ గురుకులం ప్రిన్సిపాల్ మైథిలి, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ విజయశాంతి పాల్గొన్నారు.

నాయకుల ముందస్తు అరెస్ట్

గార్ల: బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమానికి హైదరాబాద్ వెళ్తున్న సీపీఎం నాయకులను శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు ముందుస్తు అరెస్ట్ చేశారు. నాయకులు కందునూరి శ్రీనివాసరావు, అలువాల సత్యవతి, ఇమ్మడి గోవింద్, ఈశ్వర్‌లింగం, పెద్దవెంకటేశ్వర్లు ఉన్నారు.

బంజారా భవన్ నిర్మాణానికి కృషి చేయాలి



మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలో బంజారా భవన్ నిర్మాణానికి కృషి చేయాలని కోరుతూ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని శుక్రవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ ఆధ్వర్యంలో కలిసి పలువురు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బానోత్ నెహ్రూరాథోడ్, హత్యానాయక్, దరావత్ స్వామి, దరావత్ భాస్కర్, బోడ హరిలాల్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

కురవి: కురవి మండలం మోద్గులగూడెం గ్రామానికి చెందిన కుంట ఉప్పలయ్య అనే వ్యక్తి శుక్రవారం తన మోపెడ్(బైక్)పై చిన్నగూడూరు మండలం జయ్యారం వెళ్లాడు. తిరిగి మోపెడ్‌పై వస్తుండగా సూదనపల్లి శివారులో రోడ్డుపై అదుపుతప్పి కిందపడిపోయాడు. దీంతో తలకు తీవ్రగాయాలు కాగా వెంటనే 108 అంబులెన్స్‌లో మహబూబాబాద్ జనరల్ ఆసుపత్రికి తరలించారు.

కొనుగోలు కేంద్రాల ఏర్పాటు


బయ్యారం: మక్కకు మద్దతు ధరేది? అనే శీర్షికన శుక్రవారం సాక్షి దినపత్రికలో వచ్చిన వార్తా కథనానికి మార్కెఫెడ్ అధికారులు స్పందించారు. జిల్లాలో పోగుళ్లపల్లి పీఏసీఎస్ పరిధిలో కొత్తగూడ, గంగారం, ధనసరి పీఏసీఎస్ పరిధిలో కేసముద్రం, మహబూబాబాద్, గూడూరు, బయ్యారం, గార్ల, తొర్రూర్‌లలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఆయా సెంటర్లలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు మార్కెఫెడ్ డీఎం కృష్ణవేణి తెలిపారు.

కష్టపడి చదివితేనే మంచి భవిష్యత్

పెద్దవంగర: విద్యార్థులు కష్టపడి చదివితేనే మంచి భవిష్యత్ ఉంటుందని వడ్డెకొత్తపల్లి జెడ్పీ ఉన్నత హెచ్ఎం శేషావల్లి అన్నారు. శుక్రవారం మండలంలోని వడ్డెకొత్తపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల్లోని విద్యార్థులకు లయన్స్‌క్లబ్ సేవాతరుణి తొర్రూరు ఆధ్వర్యంలో ఆల్ ఇన్‌వన్, పరీక్ష సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు శ్రీదేవి, రవీందర్ రెడ్డి, పద్మావతి పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు సహకరించాలి

మహబూబాబాద్ రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు దాతల సహకారం ఉంటే వారు మరింత ఉత్సాహంగా విద్యనభ్యసించేందుకు వీలుంటుందని డీఈఓ దక్షిణామూర్తి అన్నారు. మహబూబాబాద్ మండలంలోని పర్వతగిరి ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాల పర్వతగిరి పాఠశాలల్లో తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా, స్ఫూర్తి ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో, యర్రంరెడ్డి మహేందర్ రెడ్డి సహకారంతో 90మంది విద్యార్థులకు టీషర్టులను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం మందుల శ్రీరాములు, రామసహాయం శ్రీధర్ రెడ్డి, మేకల కృష్ణయ్య, కోశాధికారి ఆకుల శ్రీకాంత్, హరినాయక్, రవి, రవికుమార్ పాల్గొన్నారు.



విద్యార్థులతో డీఈఓ దక్షిణామూర్తి